# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 4 | సంచిక: 46 | పేజీలు: 4 | వెల: రూ.4/- | గురువారం 15 అక్టోబర్ 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


# ఇన్వెస్ట్‌మెంట్లకు తెలంగాణ బెస్ట్ డెస్టినేషన్

### హైదరాబాద్ సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక

### ప్రపంచ పెట్టుబడులకు తెలంగాణను ఉత్తమ గమ్యస్థానంగా మారుస్తామన్న సీఎం

### 'క్యూర్, ప్యూర్, రేర్' జోన్ల ఏర్పాటుతో సమగ్రాభివృద్ధికి ప్రణాళిక

### 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను నిలపడమే లక్ష్యం

### దేశ జీడీపీలో రాష్ట్ర వాటాను 10 శాతానికి పెంచడమే మా సంకల్పం

### రాజకీయాలు ఎన్నికలకే పరిమితం, అభివృద్ధిపైనే మా దృష్టి అని స్పష్టం చేసిన సీఎం



**హైదరాబాద్, అక్టోబర్ 14 (నమస్తే ఉదయం)**

ప్రపంచ పెట్టుబడులకు తెలంగాణను అత్యుత్తమ గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ సంకల్పమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దేశ జీడీపీలో ప్రస్తుతం 5 శాతంగా ఉన్న తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆయన తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో ఫెడరేషన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్'ను వివరిస్తూరాష్ట్రాన్ని మూడు ప్రధాన జోన్లుగా విభజించి అభివృద్ధి చేయాలన్న తమ ప్రణాళికను వెల్లడించారు. "2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే మా లక్ష్యం. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు 'క్యూర్ ప్యూర్ రేర్ అనే మూడు జోన్లను అభివృద్ధి చేయాలని సంకల్పించాం" అని వివరించారు. క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ) హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ లోపలి ప్రాంతాన్ని ఐటీ, సేవా రంగాలు, అత్యాధునిక టెక్నాలజీ, ఆవిష్కరణలకు కేంద్రంగా తీర్చి దిద్దుతామని తెలిపారు. ప్యూర్ ఓఆర్ఆర్, రీజనల్ రింగ్ రోడ్ మధ్య ఉన్న ప్రాంతంలో తయారీ పరిశ్రమలు, ఇండస్ట్రియల్ పార్కులు, లాజిస్టిక్స్ రంగాన్ని ప్రోత్సహిస్తామని చెప్పారు. రేర్ వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింకగ్, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, గ్రామీణ ఉపాధిపై దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తవుతాయని, ప్రధాని మోదీ నిర్దేశించిన 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవడంలో రాష్ట్రాల సహకారం కీలకమని రేవంత్ రెడ్డి అన్నారు. "మా ప్రధాన దృష్టి అభివృద్ధిపైనే ఉంది. రాజకీయాలు కేవలం ఎన్నికలకే పరిమితం కావాలి" అని ఆయన వ్యాఖ్యానించారు. చార్మినార్ నుంచి హైటెక్ సిటీ వరకు హైదరాబాద్ ప్రపంచస్థాయి నగరంగా ఎలా రూపాంతరం చెందిందో గుర్తుచేశారు. పెట్టుబడిదారులకు స్నేహపూర్వక విధానాలతో పూర్తి రక్షణ కల్పిస్తామని, 'తెలంగాణ రైజింగ్' లక్ష్యాల సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్థానిక పారిశ్రామికవేత్తలు ప్రపంచస్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహిళా, యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు సూచించారు.



## మూసీ పునరుజ్జీవానికి... ఏడీబీ ఆమోదం

### రెండు ప్యాకేజీల్లో రూ.7,345 కోట్ల అంచనాతో పనులు

### తొలి దశలో 21 కి.మీ. టెండర్ల ప్రక్రియ ప్రారంభం

### టెండర్ల దాఖలుకు నవంబర్ 26 తుది గడువు

### నది ప్రక్షాళన, సుందరీకరణతో పాటు ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం

### ఔటర్ రింగ్ రోడ్‌పై ఒక ఐకానిక్ కేబుల్ స్టేడ్ బ్రిడ్జి నిర్మాణం

**హైదరాబాద్, అక్టోబర్ 14 (నమస్తే ఉదయం)**

నగరాన్ని సుందరంగా మార్చే మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు కీలక దశకు చేరుకుంది. ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) నుంచి అనుమతులు రావడంతో, తొలి దశ పనులకు మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ టెండర్లను ఆహ్వానించింది. మొత్తం 21 కిలోమీటర్ల మేర అభివృద్ధి పనులను రెండు ప్యాకేజీల కింద చేపట్టనున్నారు. ఎంఆర్‌డీసీఎల్ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, అక్టోబరు 15 నుంచి టెండర్ పత్రాలు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వస్తాయి. టెండర్లు దాఖలు చేయడానికి నవంబర్ 26ని చివరి తేదీగా నిర్ణయించారు. ఈ నెలాఖరు నాటికి అర్హత కలిగిన సంస్థను ఎంపిక చేసే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు. మొదటి దశ పనుల కోసం రూ.7,345 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. ఇందులో భాగంగా, జోన్-1ఏ కింద హిమాయత్‌సాగర్ నుంచి బాపుఘాట్ వరకు ఈసా నదిపై 9.8 కి.మీ., జోన్-1బీ కింద గండిపేట నుంచి బాపుఘాట్ వరకు మూసీపై 11.2 కి.మీ. మేర అభివృద్ధి పనులు చేపడతారు. నది ప్రక్షాళన, వరద నివారణకు రిటైనింగ్ గోడల నిర్మాణం, సుందరీకరణ, రోడ్లు, బ్రిడ్జిలు, రబ్బర్ డ్యామ్‌లు నిర్మిస్తారు. ఔటర్ రింగ్ రోడ్‌పై ఒక ఐకానిక్ కేబుల్ స్టేడ్ బ్రిడ్జి నిర్మాణం కూడా ఈ ప్రాజెక్టులో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. మొత్తం 55 కిలోమీటర్ల ఈ ప్రాజెక్టుకు ఏడీబీ రూ.4,500 కోట్ల వరకు రుణం అందించనుండగా, మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించనుంది. డిసెంబర్ 2027 నాటికి తొలి దశ పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుతం రాజేంద్రనగర్ పరిధిలో భూసేకరణ ప్రక్రియ కొనసాగుతుండగా, పరిహారంపై కొందరు స్థానికులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తి కాగానే పనులు వేగవంతం కానున్నాయి.



## ముసాయిదా ఓటరు జాబితాలో పేరులేని అర్హులు ఫారం-6తో దరఖాస్తు చేసుకోవాలి

### జడ్చర్లలో అక్టోబర్ 15, 16 తేదీల్లో ప్రత్యేక శిబిరాలు

**జడ్చర్ల: అక్టోబర్ 14, నమస్తే ఉదయం**

ఎస్ఐఆర్--2026 ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాలో పేరు లేని అర్హులైన పౌరులు తమ పేర్ల నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లా అదనపు కలెక్టర్, జడ్చర్ల ఈఆర్ఓ హరిప్రియ సూచించారు. ఈ ప్రక్రియ పురోగతిపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆమె సమీక్షించారు. ఇప్పటివరకు 98.57 శాతం నోటీసుల పంపిణీ, 91.23 శాతం విచారణలు పూర్తయినట్లు తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితాలో పేరు లేని అర్హుల సౌకర్యార్థం అక్టోబర్ 15, 16 తేదీల్లో పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అర్హత కలిగినప్పటికీ ముసాయిదా జాబితాలో పేరు కనిపించని వారు ఫారం-6 ద్వారా కొత్తగా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి. తమ పేరు జాబితాలో ఉందో లేదో పరిశీలించుకుని, పేరు నమోదు కాని అర్హులు ప్రత్యేక శిబిరాలను వినియోగించుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు ఎన్నికల అధికారులకు సహకరించాలని హరిప్రియ కోరారు.

## పోచారంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పనులకు భూమి పూజ




### రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### వచ్చే దసరాలోగా లబ్ధిదారుల చేతికి ఇంటి తాళాలు

**హైదరాబాద్, అక్టోబర్ 14 (నమస్తే ఉదయం)**

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పోచారంలో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి రాష్ట్ర పరిశ్రమలు ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్‌లో భూముల విలువ ఎకరాకు వందల కోట్ల రూపాయలు ఉన్నప్పటికీ, పేదలు నివసించే ప్రాంతాల్లోనే వారికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. నగరంలో జీవనోపాధి పొందుతున్న పేదలను దూర ప్రాంతాలకు తరలించి వారి ఉపాధికి ఇబ్బందులు కలిగించే విధానానికి స్వస్తి పలుకుతున్నామని తెలిపారు. క్యూర్ పరిధిలో మొదటి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని, 23 నియోజకవర్గాల్లో పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియను పూర్తి చేశామని

..మిగతా 2లో

## పాలమూరు ద్రోహి రేవంత్ రెడ్డి

### జిల్లాలో మళ్లీ వలసలు మొదలయ్యాయి: మాజీ మంత్రి హరీశ్ రావు ధ్వజం





**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14(నమస్తే ఉదయం):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు ద్రోహి అని, ఆయనకు పాలమూరు బిడ్డనని చెప్పుకునే అర్హత లేదని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టును పడకేయించి, జిల్లాకు సాగునీరు అందించకుండా రైతుల పొట్ట కొట్టారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గట్టు మండలం రాయపురం గ్రామంలో ఎండిపోయిన పంటపొలాలను బుధవారం మాజీమంత్రులు హరీష్ రావు, నిరంజన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి బాసు హన్మంతు నాయుడు, అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం హరీశ్ రావు మాట్లాడుతూ..కేసీఆర్ హయాంలో తలపెట్టిన పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం పండబెట్టిందని, సాగునీరు అందక జిల్లాలో మళ్లీ వలసలు ప్రారంభమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఎప్పుడో చెప్పినట్లుగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతుభంధుకు రాంరాం చెప్పిందని, మూడు పంటలకు రైతుబంధు ఎగ్గొట్టడంతో పాటు రైతుబీమాను కూడా బంద్ చేశారని విమర్శించారు. 24 గంటల నాణ్యమైన కరెంట్ కరువైందని, కళ్యాణలక్ష్మి తులం బంగారం హామీ ఏమైందని నిలదీశారు. పెళ్లికి రావాల్సిన చెక్కులు పిల్లలు పుట్టిన తర్వాత వస్తున్నాయని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు ఎవరూ ఆందోళన చెందవద్దని, ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. త్వరలోనే గద్వాల్‌లో మన కోరుకున్న నాయకుడిని ఎమ్మెల్యేగా గెలుపొందాలని ఆయన పిలుపునిచ్చారు.

## కమీషన్ల కోసం సింగరేణిని దోచుకుంటున్నారు

### రేవంత్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్



**హైదరాబాద్, అక్టోబర్ 14 (నమస్తే ఉదయం)**

సింగరేణి అక్రమాలపై ఆధారాలతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాశామనివెల్లడి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ల కోసం సింగరేణి సంస్థను పంచుకొని దోచుకుంటోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సింగరేణిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమాత్రం శ్రద్ధ లేదని, ఆయన పాలనలో సంస్థ భ్రష్టుపట్టి పోతోందని విమర్శించారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సింగరేణి కార్మిక గర్జన' సభలో ఆయన ప్రసంగించారు. కమిషన్ల లెక్కలు తేలకపోవడం వల్లే నైని టెండర్లను ప్రభుత్వం రద్దు చేసిందని కేటీఆర్ ఆరోపించారు.



## అంతర్జాతీయ రైస్ బ్రాండ్ అవార్డు గ్రహీత డాక్టర్ ఆల్డాస్ జానయ్యకు ఘన సన్మానం..

### ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బీసీ ఉద్యోగుల ఆధ్వర్యంలో కార్యక్రమం..

**రాజేంద్రనగర్,అక్టోబర్14(నమస్తే ఉదయం)**

ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం గౌరవ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆల్డాస్ జానయ్యకు అంతర్జాతీయ రైస్ బ్రాండ్ అవార్డు లభించిన సందర్భంగా బీసీ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ ఉద్యోగులు వైస్ ఛాన్సలర్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. వ్యవసాయ రంగానికి,విశ్వవిద్యాలయానికి గుర్తింపు తీసుకొచ్చేలా అంతర్జాతీయ స్థాయిలో అవార్డు అందుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు డాక్టర్ ఎం.మాధవిలత,ప్రధాన కార్యదర్శి మహేష్,డాక్టర్ సునీత దేవి,డాక్టర్ రాజయ్య,డాక్టర్ చైతన్యతో పాటు ఉద్యోగ సంఘాల నాయకులు కవిత,బిక్షపతి,సంతోష్ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ ఆల్డాస్ జానయ్యకు రాష్ట్ర ప్రభుత్వం తగిన గుర్తింపు కల్పించేలా ప్రభుత్వ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తామని బీసీ ఉద్యోగుల ప్రతినిధులు ఈ సందర్భంగా తెలిపారు. వ్యవసాయ రంగంలో ఆయన చేసిన కృషికి తగిన గుర్తింపు లభించాలని ఆకాంక్షించారు.

# ప్రకృతి ఒడిలో పూల సంబురం.. తెలంగాణ ఆత్మగౌరవ పతాకం బతుకమ్మ!

**పూలనే దేవతగా కొలిచే అపురూప సంప్రదాయం.. ఆడపడుచుల ఐక్యతకు, తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక**

**సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు**

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ జీవన ప్రతిబింబం: సీపీ డా. ఎం. రమేష్**

**సైబరాబాద్ ,అక్టోబర్ 14, (నమస్తే ఉదయం)**

ప్రకృతిని పూజించడం.. పూలలో దైవత్వాన్ని దర్శించ డం.. ఆడపడుచులంతా ఒక్కచోట చేరి ఆటపాటలతో ఆనందాన్ని పంచుకోవడం.. తరతరాలుగా వస్తున్న తెలంగాణ జీవన సంస్కృతికి అద్దం పట్టే అపురూపమైన పండుగ బతుకమ్మ. రంగురంగుల పూలను పేర్చి, ప్రకృతి ఒడిలోనే పండుగ వైభవాన్ని ఆవిష్కరించే ఈ వేడుక తెలంగాణ ఆత్మగౌరవానికి, మహిళల ఐక్యతకు, మన సంప్రదాయాల ఔన్నత్యానికి ప్రతీకగా నిలుస్తోంది. పూలనే పూజా సామగ్రిగా చేసుకుని ప్రకృతిని ఆరాధించే విశిష్టమైన సంస్కృతి తెలంగాణ సొంతమని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ పేర్కొన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో బుధవారం నిర్వహించిన బతుకమ్మ వేడుకలు సంప్రదాయాల సందడితో, పూల పరిమళాలతో కన్నుల పండువగా సాగాయి. పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులతో కలిసి సీపీ రమేష్ వేడుకల్లో పాల్గొన్నారు. వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మల చుట్టూ చేరి జానపద గీతాలు ఆలపిస్తూ, లయబద్ధంగా అడుగులు వేస్తూ సంబరాలు చేసుకున్నారు. కార్యాలయ ప్రాంగణమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది.

**ప్రకృతితో మమేకం.. సంప్రదాయాలకు పట్టం**




సైబరాబాద్ కమిషనరేట్ లో నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న మహిళా డీసీపీ మహిళా పోలీస్ సిబ్బంది

తెలంగాణలో బతుకమ్మ పండుగకు ప్రత్యేకమైన చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యం ఉంది. వర్షాకాలం ముగిసి చెరువులు, కుంటలు నీటితో కళకళలాడే సమయంలో ప్రకృతిలో సహజంగా విరబూసే తంగేడు, గునుగు, బంతి, చామంతి వంటి పూలతో బతుకమ్మను పేర్చి మహిళలు భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. ప్రకృతి ప్రసాదించిన పూలను గౌరవించడం, పర్యావరణంతో మానవ సంబంధాన్ని గుర్తుచేసుకోవడం ఈ పండుగలో అంతర్లీనంగా కనిపించే గొప్ప సందేశం.

బతుకమ్మ అనేది కేవలం పూల పండుగ మాత్రమే కాదు.. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, కుటుంబ బంధాలకు, సామాజిక ఐక్యతకు ప్రతీక. కులమతాలకు అతీతంగా మహిళలు ఒకచోట చేరి పాటలు పాడుతూ, సంప్రదాయాలను తరువాతి తరాలకు అందిస్తారు. పల్లెల నుంచి పట్టణాల వరకు ప్రతి ఇంటా పండుగ సందడి కనిపించడం తెలంగాణ ప్రజల జీవనశైలిలో బతుకమ్మకు ఉన్న ప్రత్యేక స్థానాన్ని తెలియజేస్తుంది.

**తెలంగాణ అస్తిత్వానికి సాంస్కృతిక చిరునామా**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ కీలక పాత్ర పోషిస్తోందని సీపీ రమేష్ పేర్కొన్నారు. మహిళల భాగస్వామ్యం, ప్రకృతి ఆరాధన, సామూహిక ఆనందం కలగలిసిన ఈ పండుగ తెలంగాణ ప్రజల సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటిచెబుతుందన్నారు. ఇలాంటి సంప్రదాయ వేడుకలను నిర్వహించడం ద్వారా మన మూలాలను గుర్తుచేసుకోవడంతోపాటు సంస్కృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, క్రైమ్ డీసీపీ పుష్ప, కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిణి రెడ్డి, షీ టీమ్స్ డీసీపీ సృజన, హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ఏవో జ్యోతిర్మయితో పాటు పలువురు పోలీసు అధికారులు, కమిషనరేట్ కార్యాలయ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఇంజనీర్ కోల అన్నారెడ్డికి ఘన సన్మానం

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్14(నమస్తే ఉదయం):**

జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యవర్గానికి జరిగిన ఎన్నికల్లో ఇంజనీర్ కోల అన్నారెడ్డి గ 1,961 ఓట్లు సాధించి, మొత్తం 17 మంది అభ్యర్థుల్లో రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన సాధించిన విజయాన్ని పురస్కరించుకొని, శ్రీపురం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సమాజ సేవ, సేవాభావం కలిగిన ఇంజనీర్ కోల అన్నారెడ్డి భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని ఉత్తమమైన సేవలను అందిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డాక్టర్ బంక మల్లేష్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బంక శ్రీలక్ష్మి , చీపిరిశెట్టి సత్యనారాయణ , నల్ల రాజయ్య సతీష్, పిస్క లక్ష్మీనారాయణ, పిట్టల శ్రీనివాస్ , చావ నాగేశ్వరరావు, మద్ది నారాయణ,వాకర్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ జిల్లాలో కారు ఢీ కొని యువకుడి మృతి

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్14(నమస్తే ఉదయం):**

రాజీవ్ రహదారి దాటుతున్న యువకున్ని కారు అతివేగంగా ఢీ కొట్టగా అక్కడిక్కడే మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్గునూర్ డివిజన్ కు చెందిన వీర్ల సదాలింగం అనే యువకుడు బుధవారం ఉదయం అల్గునూర్ చౌరస్తా సమీపంలో హైదరాబాద్ రోడ్డు వైపు దాటుతున్నాడు. ఈ క్రమంలో కరీంనగర్ వెళ్తున్న కారు ఢీ కొట్టడంతో రోడ్డుపై ఎగిరిపడి తలకు తీవ్రమైన గాయాలై అక్కడిక్కడే మృతి చెందాడు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానక తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. సదాలలింగం మృతితో అల్గునూర్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# పోచారంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పనులకు భూమి పూజ

**మొదటి పేజీ తరువాయి...**

వెల్లడించారు. ఇప్పటికే ఆరు చోట్ల ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశామని వివరించారు. మేడ్చల్ నియోజకవర్గంలో తొలి విడతగా 480 మంది లబ్ధిదారులను పారదర్శకమైన బహిరంగ డ్రా ద్వారా ఎంపిక చేసినట్లు తెలిపారు.ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ఇప్పటికే సొంత ఇల్లు ఉన్నవారిని గుర్తించి, అర్హతలను ధ్రువీకరించిన అనంతరం పారదర్శకంగా డ్రా నిర్వహించామని చెప్పారు. ఎంపికైన వారిలో స్థానికంగా నివసించే అర్హులనే నిర్ధారించి **మొదటి పేజీ తరువాయి...** ఇళ్లు కేటాయిస్తున్నట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 2.20 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేశామని వెల్లడించారు. త్వరలో రెండవ విడత ఇందిరమ్మ టవర్స్ కోసం మరోసారి దరఖాస్తులు తీసుకుంటామన్నారు. ఇందిరమ్మ టవర్స్‌లో ఎంపికైన లబ్ధిదారులకు కేవలం కేటాయింపు పత్రాలు ఇచ్చి సరిపెట్టబోమని, ఎలాంటి రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా పూర్తి హక్కులతో ఇళ్లను రిజిస్ట్రేషన్ చేసి అందిస్తామని మంత్రి ప్రకటించారు. ప్రతి అపార్ట్‌మెంట్‌కు సంబంధించిన భూమిలో వాటాను కూడా రిజిస్ట్రేషన్‌లో పొందుపరుస్తామని తెలిపారు. వచ్చే బతుకమ్మ పండుగ నాటికి తొలి విడత లబ్ధిదారులకు ఇళ్లను పూర్తి చేసి, వారి చేతుల మీదుగా తాళాలు అందించాలన్నదే తమ లక్ష్యమని మంత్రి వెల్లడించారు. తొలి విడతలో అవకాశం దక్కని అర్హులు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని, తదుపరి విడతల్లో కొత్త దరఖాస్తుదారులతో సహా అర్హులందరినీ పరిశీలిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడంతో పాటు, ఆయా కాలనీల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని చెప్పారు. ఖాళీగా ఉన్న ఇళ్లను గుర్తించి, సమీప ప్రాంతాల్లోని అర్హులైన పేదలకు నిబంధనల ప్రకారం కేటాయించాలని అధికారులను ఆదేశించారు.



# శ్రీ చైతన్యలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్14(నమస్తే ఉదయం): తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని తిమ్మాపూర్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. పూలను పూజిస్తూ, పకృతిని ఆరాధించే ఈ పండుగ మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తుందని ఆయన వివరించారు. విద్యార్థినిలు బతుకమ్మ ఆడిన విధానం పలువురిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ నరేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్ రాజు, కళాశాల వివిధ విభాగాల అధిపతులు కిషోర్ ,ప్రవీణ్, సంపత్ రెడ్డి, శ్రవణ్, శ్రీనివాస్, రామ నరేష్, అకాడమీ డీన్ శ్రీనివాస్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బాలకిషన్, ప్లేస్మెంట్ ఆఫీసర్ చంద్ర సేన చారి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ రామకుమార్, అధ్యాపకులు, విద్యార్థులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి గుర్తింపు పొందిన ఓడ్యారం జెడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాల

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్14(నమస్తే ఉదయం)**

: స్వచ్ఛత, వ్యక్తిగత పరిశుభ్రత, సుస్థిర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యార్థుల్లో బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందించడంలో విశిష్ట కృషి చేసిన కరీంనగర్ జిల్లా గంగాధర మండలం ఓడ్యారం జెడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాలకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. దేశవ్యాప్తంగా 190 పాఠశాలల్లో 23వ ర్యాంకు సాధించిన ఈ పాఠశాల, తెలంగాణ రాష్ట్రంలో ఎంపికైన 10 పాఠశాలల్లో ఒకటిగా నిలిచింది. గతంలో 2016--17లోనూ ఈ పాఠశాల రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం విశేషం. పాఠశాలలో పరిశుభ్రత, పచ్చదనం, పర్యావరణ పరిరక్షణ, విద్యార్థుల్లో క్రమశిక్షణ వంటి అంశాలను నిరంతరం అమలు చేయడం ఈ విజయానికి దోహదపడింది.ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు ఈ. శ్రీనివాస్‌తో పాటు పాఠశాల అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన మాజీ ప్రధానోపాధ్యాయుడు, మాజీ మండల విద్యాధికారి ఎనుగు ప్రభాకర్ రావును అభినందించారు. తన పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయి సత్కార కార్యక్రమం త్వరలో ఢిల్లీలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలకు ప్రశంసాపత్రంతో పాటు పాఠశాల అవసరాల కోసం రూ.1,00,000 నగదు ప్రోత్సాహకం అందించనున్నారు. ఈ నిధులను పాఠశాల అభివృద్ధికి, ఎస్ హెచ్ వి ఆర్ ప్రమాణాలను మరింత మెరుగుపరచడానికి వినియోగించుకోవచ్చు. ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి సత్కార కార్యక్రమానికి వెళ్లే సమయంలో తనకు ముందుగా సమాచారం అందించాలని, ఢిల్లీలోని తన అధికారిక నివాసానికి రావాలని బండి సంజయ్ పాఠశాల ప్రతినిధులకు సూచించారు.ఈ విజయంపై మాజీ ప్రధానోపాధ్యాయుడు, మాజీ మండల విద్యాధికారి ఎనుగు ప్రభాకర్ రావు హర్షం వ్యక్తం చేస్తూ, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు ఈ. శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బందిని అభినందించారు. పాఠశాల అభివృద్ధికి సమష్టి కృషి, నిరంతర పర్యవేక్షణ, పర్యావరణహిత కార్యక్రమాల అమలే ఈ జాతీయ స్థాయి విజయానికి పునాదులని తెలిపారు.జాతీయ స్థాయిలో ఓడ్యారం పాఠశాలకు లభించిన ఈ గుర్తింపు కరీంనగర్ జిల్లాకు గర్వకారణంగా నిలవడంతో పాటు, ఇతర ప్రభుత్వ పాఠశాలలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

# అన్నపూర్ణాదేవిగా కట్టమైసమ్మ....దర్శనానికి పోటెత్తుతున్న భక్తజనం..!







**బుద్వేల్ టీచర్స్ కాలనీలో భక్తి సందడి**

**ప్రత్యేక పూజలు,మహా అన్నప్రసాదంతో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు**

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పోతురాజు రామకృష్ణ జ్యోతి దంపతులు**

**రాజేంద్రనగర్, అక్టోబర్ 14 (నమస్తే ఉదయం)**

అమ్మవారి నామస్మరణతో మార్మోగుతున్న ఆలయం. భక్తుల రాకతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న ప్రాంగణం.రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ టీచర్స్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ దేవాలయంలో శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి పారవశ్యంతో ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో మూడో రోజు అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అన్నపూర్ణాదేవి అలంకారంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థప్రసాదాలు స్వీకరించారు.

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పోతురాజు రామకృష్ణ జ్యోతి దంపతులు**

ఆలయ ప్రధాన అర్చకులు తాళ్లపాక సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజల్లో గండిపేట మండలం టియుడబ్ల్యూ (ఐజెయు)కార్యనిర్వహక కార్యదర్శి,ఏడబ్ల్యూఏ కమిటీ సభ్యులు,రాజేంద్రనగర్ నియోజకవర్గ రిపోర్టర్,పోతురాజు రామకృష్ణ జ్యోతి దంపతులు,

శ్రీ కొండ లక్ష్మణ్ ఉద్యానవన వర్సిటీ నాన్ టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షులు పోతురాజు యాదయ్య విజయలక్ష్మి దంపతులు,పందుల విజయలక్ష్మి కుటుంబ సభ్యులు,పాల్గొని అమ్మవారిని పూజించారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రగడమ్‌పల్లి శ్రవణ్ కుమార్, టీచర్స్ కాలనీ అధ్యక్షుడు నందిగామ నరసింహ, శ్రీనివాస సేవా సమితి అధ్యక్షుడు పెండ్యాల సాయి మాలిక్,బాలు,టిచర్ సురేష్,రాజేందర్,కుమార్, రాజేందర్ పాండే,సాయి కుమార్,ఓగిరాల హరికృష్ణ,శివ,భక్తులు పాల్గొన్నారు.

**భక్తులకు మహా అన్నప్రసాదం**

ప్రత్యేక పూజల అనంతరం పోతురాజు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.భక్తులకు అమ్మవారి దర్శనంతో పాటు అన్నప్రసాదం అందించడం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

తొమ్మిది రోజులపాటు నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుతుండటం సంతోషంగా ఉందని ఆలయ కమిటీ సభ్యులు కోరని శ్యామ్,కోరని నరేందర్ తెలిపారు. రానున్న రోజుల్లోనూ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

# సీజ్ చేసిన ఆగని నిర్మాణ పనులు

### గోల్డెన్ హైట్స్ కాలనీ లో సీజ్ చేసిన బహుళ అంతస్థు భవనం

### గోల్డెన్ హైట్స్ కాలనీలో అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు

**బుద్వేల్, అక్టోబరు 14 (నమస్తే ఉదయం)**

రాజేంద్రనగర్ సర్కిల్ లో అనుమతులు ఒకలా తీసుకుని నిర్మాణం మరొకల చేపడుతున్న ఏడంతస్థుల భవనాన్ని బుధవారం టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు సీజ్ చేశారు. సీజ్ చేసిన గంట అనంతరం పనులు కొనసాగుతుండటం విశేషం. సదరు నిర్మాణ దారుడు స్టిల్ట్ ప్లస్ ఐదు అంతస్థుల భవనానికి అనుమతులు తీసుకున్నాడు. అలా కాకుండ ఏడంతస్థుల భవనం నిర్మాణం చేస్తున్నాడు. గుర్తించిన అధికారులు రెండు సార్లు నోటీసులు జారీ చేశారు. అయినా స్పందించక పోవడం తో బుధవారం ఆ భవనాన్ని సీజ్ చేశారు. సీజ్ చేసిన భవనం వద్ద గంట తర్వాత తిరిగి పనులు ప్రారంభించి టౌన్ ప్లానింగ్ అధికారులకే నిర్మాణదారులు సవాల్ విసిరారు.



గోల్డెన్ హైట్స్ కాలనీ లో సీజ్ చేసిన భవనం


సీజ్ చేసిన గంట తర్వాత పనులు చేస్తున్న మేస్త్రీ లు

**గోల్డెన్ హైట్స్ కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా అనేక నిర్మాణాలు**

రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల లలో అక్రమ నిర్మాణల జోరు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. ఎలాం టి అనుమతులు లేకుండ భారీ భవనాలు నిర్మిస్తున్నారు. 'అడ్డుకోవాల్సిన అధికారులు ఆ వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. 200గజాల లోపు ఉన్న స్థలాలలో ఐదంతస్థుల భవనాలు నిర్మాణం జరుగుతున్నాయి. దీంతో జీహెచ్ఎంసీ ఆదాయానికి భారీ గండి పడుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. గోల్డెన్ హైట్స్ కాలనీలో అన్ని భవనాలు ఏడంతస్థుల పైనే ఉంటాయి. ఇక్కడ అనుమతులు రెండం తస్థులు, ఐదు అంతస్థుల వరకే ఉంటాయి. అయితే ఇక్కడ అనుమతులు లేకున్నా నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయి.





## బండ్లగూడ,కిస్మత్‌పూర్ డివిజన్లలో రూ.6.06కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

### సీసీ రోడ్లు,యూజీడీ డ్రైనేజీ నిర్మాణాలతో మౌలిక వసతుల మెరుగుదల..

### ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్,అక్టోబర్14(నమస్తే ఉదయం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని బండ్లగూడ,కిస్మత్‌పూర్ డివిజన్లలో మొత్తం రూ.6.06 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు.బండ్లగూడ డివిజన్ 121తో పాటు కిస్మత్‌పూర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో స్థానిక ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం,రవాణా సౌకర్యాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఈ పనులను చేపట్టనున్నారు.ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో సీసీ రోడ్లు,భూగర్భ డ్రైనేజీ (యూజీడీ)నిర్మాణ పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు.దర్గా ఖాలిజ్ ఖాన్,ఎల్.వి.ప్రసాద్ హాస్పిటల్ పరిసర ప్రాంతం,ఇందిరమ్మ కాలనీ,ఓంనగర్,ఆనంద్ నగర్,బండ్లగూడ వార్డు కార్యాలయ రోడ్డు,ప్రశాంత్ నగర్ కాలనీతో పాటు కిస్మత్‌పూర్‌లోని రాఘవేంద్రకాలనీలో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.ఈ పనులు పూర్తయితే కాలనీల్లో రహదారుల సౌకర్యం మెరుగుపడటంతో పాటు మురుగునీటి పారుదల సమస్యలకు పరిష్కారం లభించే అవకాశం ఉంది.స్థానిక ప్రజలకు రోజువారీ ప్రయాణాల్లో ఇబ్బందులు తగ్గి,కాలనీల్లో మౌలిక వసతులు మరింత మెరుగుపడనున్నాయి. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి,నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్పష్టం చేశారు.పట్టణవాసులకు మెరుగైన జీవన ప్రమాణాలు, ఆధునిక వసతులు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు.అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని,నిర్దేశించిన గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు గడువు నవంబర్ 6 అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి..

### మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**రాజేంద్రనగర్,అక్టోబర్14(నమస్తే ఉదయం)**



హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.పట్టభద్రుల ఓటరు జాబితాను కొత్తగా రూపొందిస్తున్నందున గతంలో ఓటరుగా నమోదైన వారు సైతం తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.అర్హులైన పట్టభద్రులు 2026నవంబర్ 6వ తేదీలోపు ఫారం-18ద్వారా ఆన్‌లైన్‌లో లేదా సంబంధిత ఎన్నికల అధికారుల వద్ద ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.నమోదు ప్రక్రియకు సంబంధించిన వివరాల కోసం సమీపంలోని మీ సేవ కేంద్రం లేదా స్థానిక ప్రజాప్రతినిధులను సంప్రదించాలని కోరారు.2023 అక్టోబర్ 31వ తేదీ నాటికి లేదా అంతకుముందే గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ లేదా తత్సమాన అర్హత పొందిన వారు,ఇతర ఎన్నికల నిబంధనలకు లోబడి పట్టభద్రుల ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఓటరు నమోదు చివరి తేదీ నవంబర్ 6 కావడంతో గడువు వరకు వేచి ఉ ండకుండా ముందుగానే దరఖాస్తులు సమర్పించాలని సబితాఇంద్రారెడ్డి కోరారు.అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

## బీజేపీ ఎస్సీ మోర్చా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా పి రవీందర్ నియామకం

**బుద్వేల్, అక్టోబరు 14 (నమస్తే ఉదయం)**



బీజేపీ రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులుగా రాజేం ద్రనగర్ కు చెందిన పి రవీందర్ నియమితులైనారు. ఈ మేరకు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు విట్యాల నర్సింహ్మ ప్రకటన విడుదల చేశారు. బీజేపీ రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ సూచన ల మేరకు ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కాంతికిరణ్ ఆదేశాల మేరకు జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షునిగా పి రవీందర్ ను నియమించారు. ఈ సందర్భంగా పి రవీందర్ మాట్లాడుతూ, గతంలో తాను ఎస్సీ మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యునిగా పనిచేశానని గుర్తు చేశారు. పార్టీ పటిష్టత కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.

## చింత చెట్టు పైనుండి పడి వ్యక్తి మృతి

**బుద్వేల్, అక్టోబరు 14 (నమస్తే ఉదయం)**

చింత చెట్టు పైనుండి పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రాజేంద్రనగర్ కిష్టమ్మ గుట్ట ప్రాంతానికి చెందిన ఆంజనేయులు 52 దినసరి కూలీ.మంగళవారం సాయంత్రం ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. బుధవారం ఉ దయం యూనివర్సిటీ కిద్వాయి గార్డెన్ ప్రాంతంలోని చింతచెట్టు వద్ద పడి ఉండడంతో స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలాన్ని చేరుకున్న కుటుంబ సభ్యులు పరిశీలించగా మృతి చెంది ఉన్నాడు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.సంఘటన చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని ఉస్మానియా మార్చుడానికి తరలించారు. చింతచెట్టు పైకి ఎక్కి చింతకాయలు తెంపుతూ ప్రమాదవశాస్తూ కిందపడి మృతి చెంది ఉండవచ్చునాని పోలీసుల భావిస్తున్నారు. మృతదేహం పడి ఉన్న తీరు గాయాలను బట్టి పై నుండి పడి మృతి చెంది ఉండవచ్చునని పోలీసులు అనుమానిస్తున్నారు. చింత చెట్టు వద్ద ప్లాస్టిక్ కవర్లో కొంత చింతకాయ తెంపిన ఆనవాళ్లు పోలీసులు గుర్తించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఊరెళ్లేవారు తగిన జాగ్రత్తలు పాటించాలి

### ఐడీఏ బొల్లారం పోలీస్ ఇన్స్పెక్టర్ వి. సుధీర్ కుమార్ సూచన

**పటాన్ చెరు, అక్టోబర్ 14( నమస్తే ఉదయం):**




దసరా పండుగ సెలవుల నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లే ప్రజలు ఇళ్లలో దొంగతనాలు జరగకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఐడీఏ బొల్లారం పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌ స్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ) వి. సుధీర్ కుమార్ సూచించారు. తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా దొంగలు చేతివాటం ప్రదర్శించే అవకాశం ఉ న్నందున కాలనీవాసులు, స్థానికులు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఆయన ప్రజలకు పలు కీలక సూచనలు జారీ చేశారు. ఇంట్లో నగదు, బంగారు ఆభరణాలను ఉ ంచకుండా బ్యాంకు లాకర్లలో లేదా సురక్షిత ప్రాంతాల్లో భద్రపరుచుకోవాలి. పటిష్టమైన తాళాలు వాడి, ఇంటి తలుపులు, కిటికీలు సరిగ్గా మూసివేసి నాణ్యమైన, దృఢమైన తాళాలు వేయాలి. ఇంటి తాళం చెవులను డోర్‌మ్యాట్‌ల కింద, పూలకుండీలలో దాచకూడదని సూచించారు.

**పొరుగువారికి సమాచారం ఇవ్వండి**

ఊరికి వెళ్లే సమాచారాన్ని నమ్మకమైన పొరుగువారికి లేదా అపార్ట్‌మెంట్ సెక్యూరిటీ సిబ్బందికి తెలిపి, ఇంటి పరిసరాలపై నిఘా ఉంచాలని కోరాలి. సీసీ కెమెరాలు -- విద్యుత్ దీపాలు: ఇంట్లోని సీసీ కెమెరాలు సరిగ్గా పనిచేస్తున్నాయో లేదో సరిచూసుకోవాలి. రాత్రి సమయాల్లో ఇంటి బయట, వరండాల్లో వెలుతురు ఉండేలా లైట్లను అమర్చుకోవాలి.సోషల్ మీడియాలో జాగ్రత్త వహించాలి, తాము కుటుంబంతో సహా ఊరికి వెళ్తున్నట్లు, ప్రయాణ వివరాలు, ఫొటోలను సోషల్ మీడియాలో పోస్టు చేయవద్దు. కాలనీలు, నివాస ప్రాంతాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపిస్తే వెంటనే డయల్ 112 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలి. ప్రజలు ఈ సూచనలు పాటిస్తూ పోలీసు యంత్రాంగానికి సహకరించాలని బొల్లారం పోలీస్ ఇన్స్పెక్టర్ సుధీర్ కుమార్ విజ్ఞప్తి చేశారు.


రాజేంద్రనగర్ తహసిల్దార్ బొమ్మ రాములు కు వినతి పత్రం అందచేస్తున్న బి ఆర్ ఎస్ నాయకులు శీలం తిరుపతి రెడ్డి

## గగన్‌పహాడ్ ప్రెస్టీజ్ సిటీ పక్కన ఉన్న ములగు చెరువు (పెద్ద చెరువు) హద్దుల నిర్ధారణ ఎక్కడ.?

**బుద్వేల్,,అక్టోబర్14 (నమస్తే ఉదయం) :**

చెరువుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో చెరువుల అసలు హద్దులు,వాటి పరిధిలోని భూముల వివరాలపై స్పష్టత ఉండాల్సిన అవసరం ఉందని గగన్‌పహాడ్ బస్తీ వాసులు కోరుతున్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం గగన్‌పహాడ్ పరిధిలో ప్రెస్టీజ్ సమీపంలో ఉన్న ములగును లేక్ (పెద్ద చెరువు -లేక్ ఐడీ2921) కు సంబంధించి సమగ్ర భూసర్వే నిర్వహించి,చెరువు హద్దులను అధికారికంగా నిర్ధారించాలని రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

**చెరువు శిఖం, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌పై స్పష్టత ఏదీ.?**

చెరువు పరిరక్షణలో భాగంగా చెరువు శిఖం భూములు, పూర్తిస్థాయి నీటిమట్టం (ఎఫ్‌టీఎల్), బఫర్ జోన్ పరిధిని శాస్త్రీయంగా,రికార్డుల ఆధారంగా నిర్ధారించడం కీలకమని బస్తీ వాసులు పేర్కొంటున్నారు. చెరువు హద్దులు,పరిసర భూముల మధ్య ఉన్న సరిహద్దులపై స్పష్టత లేకపోతే భవిష్యత్తులో భూవివాదాలు తలెత్తే అవకాశం ఉ ందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అందువల్ల సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలని కోరుతున్నారు.

**పాత రికార్డుల ఆధారంగా సమగ్ర విచారణ..**

గ్రామ మ్యాప్, టిప్పన్, సేత్వార్ తదితర రెవెన్యూ రికార్డులను పరిశీలించి, సదరు సర్వే నంబర్లలో ప్రభుత్వ భూములు,చెరువు శిఖం భూములు లేదా చెరువు పరిధికి సంబంధించిన భూములు ఉన్నాయా అనే అంశాన్ని తేల్చాలని వినతిలో పేర్కొన్నారు.రికార్డులు, క్షేత్రస్థాయి పరిస్థితుల మధ్య ఏవైనా వ్యత్యాసాలు గుర్తిస్తే వాటిని అధికారికంగా నమోదు చేసి,నిబంధనల ప్రకారం పరిష్కరించాలని కోరుతున్నారు.

**ఆక్రమణలు ఉంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి..**

సర్వే సమయంలో చెరువు హద్దుల ఉల్లంఘనలు లేదా ఆక్రమణలు ఉన్నట్లు గుర్తిస్తే,వాటిని సంబంధిత రికార్డులతో నిర్ధారించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని బస్తీ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.అయితే ప్రస్తుతం ఏదైనా ఆక్రమణ ఉన్నట్లు నిర్ధారణ కాలేదని, అధికారిక సర్వే, రికార్డుల పరిశీలన ద్వారానే వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉందని స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది.

**ఆర్‌డీఓ,తహసిల్దార్,లకు వినతి..**

ములగును చెరువు పరిరక్షణ,ప్రభుత్వ భూముల రక్షణ దృష్ట్యా రాజేంద్రనగర్ ఆర్డీవో శ్రీధర్,మండల తహసీల్దార్ బొమ్మ రాములు తక్షణమే స్పందించాలని గగన్‌పహాడ్ గ్రామస్తులు,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి, సూరెడ్డి సాయికృష్ణారెడ్డి,రవికుమార్,వెంకటేష్ గౌడ్, సాయి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసి వివరాలను వెల్లడించారు.మండల సర్వేయర్,రెవెన్యూ అధికారులు,అవసరమైన చెరువుల పరిరక్షణశాఖల సమన్వయంతో సమగ్ర సర్వే నిర్వహించి,చెరువు అసలు హద్దులు,ఎఫ్‌టీఎల్,బఫర్ జోన్ వివరాలను అధికారికంగా నిర్ధారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సర్వే పూర్తయిన అనంతరం నివేదిక,సర్వే మ్యాప్,హద్దుల వివరాలను నిబంధనల ప్రకారం అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు.చెరువు పరిరక్షణకు అధికారులు తీసుకునే చర్యలపై స్థానికంగా ఆసక్తి నెలకొంది.

## అక్రమ నల్లా కనెక్షన్ కొనసాగడానికి రూ. 3లక్షలు తీసుకున్న అధికారిపై విచారణ చేపడుతున్న జలమండలి

**బుద్వేల్, అక్టోబరు 14 (నమస్తే ఉదయం)**


7:19 5G 43%

New Doc 10-13-2...

GOVERNMENT OF TELANGANA

HYDERABAD METROPOLITAN WATER SUPPLY AND SEWERAGE BOARD

OFFICE OF THE MANAGING DIRECTOR,
KHAIRATABAD, HYDERABAD-500004.

Memo No.213250/P&A/B3/2026/ 5466 Dated: 12.10.2026.

Sub: HMWSSB – Complaint received against Sri Syed Akther Ali, ATO(CB/WS), O/o. the GM(E)-9, Rajendranagar & Attapur Circle – Report called for - Reg.

Ref: Complaint received against Sri Syed Akther Ali, ATO(CB/WS) through Whatsapp, Dt: 07.10.2026.

***

The General Manager(Engg)-9, Rajendranagar & Attapur Circle, Rajendranagar Zone – 5, HMWSSB, is informed that, a complaint has been received against Sri Syed Akther Ali, ATO(CB/WS), leveling allegation that, he has issued a Notice to Mr. Khader, Owner of Arman Hotel regarding an illegal water and sewerage connection. The connection was not regularized and Sri Syed Akther Ali, ATO(CB/WS), has taken Rs.3,00,000/- from the Hotel owner and attached the photos of the premises.

Therefore, The General Manager(Engg)-9, Rajendranagar & Attapur Circle, Rajendranagar Zone – 5, HMWSSB, is requested to conduct an inquiry and submit his report in matter for taking further action.

Encl: As Above

Sd/-
DIRECTOR(PERSONNEL)

To
The General Manager(Engg)-9,
Rajendranagar & Attapur Circle,
Rajendranagar Zone – 5, HMWSSB.

//T.C.F.B.O//

SENIOR OFFICER(P&A)

Scanned with OKEN Scanner

రాజేంద్రనగర్ జలమండలి కార్యాలయంలో ఏటీఓ (సీబీ/డబ్ల్యుఎస్)గా విధులు నిర్వహిస్తున్న సయ్యద్ అక్తర్ అలీ జలమండలి కార్యాలయంలో చేస్తున్న అవినీతి కార్యకలా పాలపై ఉ న్నతాధికారులు విచారణకు ఆదేశించారు. పీడీపీ చౌరస్తా లో ఉన్న అర్మాన్ హోటల్ కు అనుమతులు లేకుండ నల్లా కనెక్షన్ తీసుకున్నారని, దాన్ని పరిశీలించిన సయ్యద్ అక్తర్ అలీ చర్యలు తీసుకోకుండ రూ. 3లక్షలు లంచంగా తీసుకున్నారని జలమండలి ప్రధాన కార్యాలయం కు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు అందింది. అక్రమ నల్లా కనెక్షన్ కు సంబందించి ఫోటోలు కూడా పంపించారు. స్పందిం చిన జలమండలి ఉన్నతాధికారులు గత శనివారం విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపించినట్లు తెలిసింది. అది నిజం కావడంతో రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లలో జలమండలి ఏటీఓ గా పనిచేస్తున్న సయ్యద్ అక్తర్ అలీపై విచారణ జరుపాలని బుధవారం రాజేంద్రనగర్ జలమండలి జనరల్ మేనేజరు కార్యాలయానికి ఖైరతాబాద్ లోని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ కార్యాలయం నుంచి లేఖ మెమో నెం 213250/ పిఅండ్ /బీ3/2026/5466 వచ్చింది. లేఖ అందుకున్న రాజేంద్రనగర్ జలమండలి అధికారులు సయ్యద్ అక్తర్ అలీ పై విచారణ చేపట్టడానికి సిద్ధమౌతున్నారు.

# సంరక్షకులే జంతు ప్రదర్శనశాలకు గుండెకాయలు

**దక్షిణాది జూ యానిమల్ కీపర్ల శిక్షణ కార్యక్రమంలో టిజిఎఫ్‌డిసిఎల్ విసి, ఎండి డైరెక్టర్ సునీతా ఎం.భగవత్**

**జూలలో యానిమల్ కీపర్ల పాత్రే కీలకం: భోపాల్‌లోని ఐఎఫ్‌ఎం డైరెక్టర్ డా. కె. రవిచంద్రన్**

**జంతు సంరక్షకుల నిబద్ధతే జంతువుల ఆరోగ్యం: క్యూరేటర్ జె.వసంత**

**జూ పార్కుల నిర్వాహణలో మార్గదర్శకాలు పాటించాలి: సి.జెడ్.ఎ లా ఆఫీసర్ రితికా ప్రసాద్**

**రాజేంద్రనగర్, అక్టోబర్ 14(నమస్తే ఉదయం)**

జంతు సంరక్షకులే జంతుప్రదర్శనశాలకు గుండెకాయ వంటివారని తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ వైస్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ సునీతా ఎం.భగవత్ అన్నారు. జంతువుల ఆకలి, నడక లేదా ప్రవర్తనలో చిన్న మార్పులను గమనించడమే వాటి భవిష్యత్తును నిర్ధారించే మొదటి రోగనిర్ధారణ సాధనం అని తెలిపారు. బుధవారం నగరంలోని నెహ్రూ జూలాజికల్ పార్కులోని బయోస్కోప్ హాల్లో దక్షిణ భారతదేశంలోని జంతు ప్రదర్శనశాల జంతు సంరక్షకుల కోసం నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీతా ఎం.భగవత్ మాట్లాడుతూ సెంట్రల్ జూ అథారిటీ మార్గదర్శకాలు,ప్రామాణిక కార్యాచరణ విధానాలను అనుసరించి సేవలందించే యానిమల్ కీపర్లు జంతువుల ఆరోగ్య పరిస్థితి ఇట్టె గుర్తించే వీలు ఉంటుందన్నారు. అలాగే జంతువుల నుండి మనుషులకు సోకే వ్యాధులు (జూనోటిక్ వ్యాధులు) , వ్యక్తిగత పరిశుభ్రతపై దృష్టి పెడుతుందని ఆమె తెలిపారు. జంతు సంరక్షులు తమ సమస్యలను బహిరంగంగా చెప్పడంతో పాటు వివిధ రాష్ట్రాల్లోని తోటి యానిమల్ కీపర్ల నుంచి నేర్చుకోవాలన్నారు. శిక్షణ పూర్తి చేసుకుని కనీసం ఒక కొత్త పద్ధతినైనా తమ జంతుప్రదర్శనశాలకు తీసుకువెళ్లాలని ఆమె సూచించారు.



**జూలలో యానిమల్ కీపర్ల పాత్రే కీలకం:**

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ డా. కె. రవిచంద్రన్ మాట్లాడుతూ జంతుప్రదర్శనశాలలో జంతు సంరక్షకులు చాలా కీలక పాత్ర పోషిస్తారన్నారు. అన్ని విధాలుగా జంతువులను జాగ్రత్తగా చూసుకుంటారని, వాటితో మంచి సంబంధాన్ని కలిగి ఉ ఒంటారన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం పరిశుభ్రతను పాటించడం, ఆవరణను సుసంపన్నం చేయడం, దాణా, ఆహార పట్టిక నిర్వహణ, జంతువులను రక్షించడం, క్వారంటైన్ నియమావళి ఇతర అంశాలలో వారి కార్యకలాపాలను మెరుగుపరచడానికి ఈ శిక్షణ కార్యక్రమం దోహదపడుతుందని చెప్పారు. జంతు సంరక్షకుల నిబద్ధతే జంతువుల ఆరోగ్యం:

నెహ్రూ జంతు ప్రదర్శనశాల క్యూరేటర్ జె. వసంత మాట్లాడుతూ ప్రతి జంతు ప్రదర్శనశాలకు జంతు సంరక్షకులే వెన్నెముక అని అన్నారు. రోజువారీ పరిశీలన, సంరక్షణ, నిబద్ధత జంతువుల ఆరోగ్యం అని గుర్తు చేశారు. జంతువుల ప్రవర్తన చూసి వాటికి ఏమి కావాలో సమకూర్చే బాధ్యతను యానిమల్ కీపర్లు నిర్వర్తిస్తారన తెలిపారు. జంతు ప్రవర్తన, జూనోటిక్ వ్యాధులు, జంతు రక్షణ పరికరాల ప్రదర్శన, కొత్తగా వచ్చిన జంతువుల క్వారంటైన్, పశువైద్య సంరక్షణ, ఆవరణల నిర్వహణ , భద్రతా నియమావళి వంటి రంగాలలో ప్రతి యానిమల్ కీపర్ ఆచరణాత్మక నైపుణ్యాలను బలోపేతం చేయడానికి ఈ శిక్షణా కార్యక్రమంరూపొందించబడిందని



సెంట్రల్ జూ అథారిటీ యొక్క జంతు ప్రదర్శనశాల నిర్వహణ మార్గదర్శకాలు, పాటించాల్సిన ప్రామాణిక కార్యాచరణ విధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నెహ్రూ జూ అసిస్టెంట్ డైరెక్టర్ (వెట్) డాక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి బందీ సంరక్షణలో ఉన్న జంతువుల ఐదు స్వేచ్ఛలను అర్థం చేసుకోవడంపై ప్రజెంటేషన్ ఇచ్చారు. డాక్టర్ నవీన్ కుమార్, డి.డి (వెట్) (రిటైర్డ్) అడవి జంతువుల ప్రవర్తన మరియు బందీగా ఉన్న జంతువుల ప్రవర్తన గురించివివరించారు.బిబినగర్‌లోని ఎయిమ్స్‌కు చెందిన డాక్టర్ లక్ష్మి బృందం జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధులు (జూనోటిక్ వ్యాధులు) ,జంతుప్రదర్శనశాల సంరక్షకుల వ్యక్తిగత పరిశుభ్రతతో సహా నివారణ చర్యల గురించి వివరించారు. పంజరాల రకాలు, బయటి నుండి రక్షించబడిన జంతువులను క్వారంటైన్‌లో ఉంచడం తోపాటు వాటి సంరక్షణ పై శిక్షణ బృధానికి క్షేత్ర స్థాయి అధ్యయనం చేయించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ క్యూరేటర్ జె. మురళీధర్, అసిస్టెంట్ డైరెక్టర్ (వెట్) డాక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ క్యూరేటర్లు నజియా తబస్సుమ్, లక్ష్మణ్, డాక్టర్ మోహన్ రెడ్డి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు కరుణాకర్, హేమ, పిఆర్ ఓ హెచ్.ఎం. హనీఫుల్లా, జడ్ఈఓ దీపక్ తరుణ్ తోపాటు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల చెందిన 35 మంది వివిధ జూపార్కుల ప్రతినిధులు పాల్గొన్నారు.



# బతుకమ్మ తెలంగాణ సంస్కృతికి ప్రతీక - జిల్లా గణేష్ నేత

**ఆల్విన్ డివిజన్ శ్రీ మారెమ్మ దేవాలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు**

**కూకట్ పల్లి, అక్టోబర్ 14 (నమస్తే ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ డివిజన్ పరిధిలోని పంచమి కాలనీలో దేవి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో జిల్లా గణేష్ నేత కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.పంచమి కాలనీలోని శ్రీ మారెమ్మ దేవాలయంలో నెలకొల్పిన దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా గణేష్ నేత మాట్లాడుతూ... దేవి నవరాత్రులలో ప్రతి రోజు అమ్మవారిని ఒక్కో అవతారంలో పూజిస్తారని తెలిపారు. తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబమైన బతుకమ్మ పండుగ ఈ నవరాత్రులతో ముడిపడి ఉండటం విశేషమన్నారు. తీరొక్క పూలతో బతుకమ్మను అమ్మవారి స్వరూపంగా కొలుస్తారని, అమ్మవారిని కొలిస్తే సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు కలుగుతాయనే నమ్మకంతో ఆడబిడ్డలందరూ ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అన్నదానం గొప్ప సేవా కార్యక్రమం టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్

**అల్లాపూర్‌లోనిశివాజీ నగర్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఘనంగా దసరా నవరాత్రి వేడుకలు**

**కూకట్ పల్లి, అక్టోబర్ 14(నమస్తే ఉదయం)**

దసరా నవరాత్రుల సందర్భంగా అల్లాపూర్‌లోని శివాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లక్ష్మణ్ గౌడ్ పర్యవేక్షణలో జరిగింది.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ దసరా నవరాత్రులు భక్తి, ఐక్యత, సోదరభావానికి ప్రతీకలని పేర్కొన్నారు. ఇలాంటి పవిత్ర పర్వదినాల్లో అన్నదానం చేయడం గొప్ప సేవా కార్యక్రమమని, ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకు వచ్చి పేదలకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను బలోపేతం చేస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వాజిద్ పాషా, మస్తాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల సత్యం, తిరుపతి, నరసింహ యాదవ్, అబ్దుల్లా, జమీర్, వాసు, రేష్మ తదితరులు పాల్గొన్నారు.



# బాలాజీ నగర్ సాయి బాబా ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**గాయత్రీ దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు - కుటుంబంతో పూజలు చేసిన సాధు ప్రతాప్ రెడ్డి**

**కూకట్‌పల్లి, అక్టోబర్ 14 (నమస్తే ఉదయం)**

కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలాజీ నగర్ సాయి బాబా దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. నాల్గవ రోజు అమ్మవారు గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా సాధు ప్రతాప్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో ఆధ్యాత్మిక భావాన్ని, భక్తిభావాన్ని పెంపొందిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు భారీగా పాల్గొన్నారు.



# కెపిహెచ్‌బిలో ఘనంగా మిస్ అండ్ మిస్సెస్ ఉమెన్స్ డ్రెస్సెస్ షోరూం ప్రారంభం

**వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించిన జనంపల్లి పురేందర్ రెడ్డి**

**కూకట్ పల్లి, అక్టోబర్ 14 (నమస్తే ఉదయం)**

కెపిహెచ్‌బి కాలనీ మెయిన్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మిస్ అండ్ మిస్సెస్ ఉ మెన్స్ డ్రెస్సెస్ క్లాత్ షోరూంను రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్టమర్లకు నాణ్యమైన బట్టలను సరసమైన ధరలకు అందించి, ఆకర్షణీయమైన ధరలతో వినియోగదారులను ఆకట్టుకోవాలని షాపు యజమానులకు సూచించారు.షోరూం యజమానులు అభిలాష్ రెడ్డి, జయంత్ కుమార్, వివి రెడ్డిలను ఆశీర్వదిస్తూ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని మనస్పూర్తిగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి. నర్సింగ్ రావు, శ్రీధర్, జి. ప్రసాద్, గణేష్, మురళి తదితరులు పాల్గొని యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.

# యువ రైతు అనుమానస్పద మృతి

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14(నమస్తే ఉదయం):**

కేటిదొడ్డి మండలం గంగన్ పల్లి గ్రామానికి చెందిన వీరేష్(30) అనే రైతు అనుమానస్పదంగా మృతి చెందాడు. బుధవారం ఉదయం మైలగడ్డ స్టేజ్ సమీపంలో గల తన వ్యవసాయ పొలానికి వెళ్లాడు. పొలంలో ఎవరు లేని సమయంలో ఒక చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు గుర్తించారు. మృతునికి భార్య పిల్లలు ఉన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గద్వాల జిల్లా ఆసుపత్రికి తరలించారు. అయితే మృతి చెందిన యువకుడు గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.





# గద్వాల పట్టణంలో ఫర్టిలైజర్, పెస్టిసైడ్ షాపుల తనిఖీ.. 'పారాక్వాట్' కలుపు నివారణ మందు అమ్మితే కఠిన చర్యలు:

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14(నమస్తే ఉదయం):**

గద్వాల పట్టణంలోని పలు ఫర్టిలైజర్ మరియు పెస్టిసైడ్ (ఎరువులు, పురుగుల మందుల) దుకాణాలను గద్వాల టౌన్ ఎస్ఐ ఎం. శ్రీనివాస్, వ్యవసాయాధికారి ప్రతాప్ కుమార్ బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిషేధిత, ప్రమాదకరమైన'పారాక్వాట్' కలుపు నివారణ మందును ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించవద్దని సూచించారు. వ్యవసాయ రసాయనాలు ఎరువుల విక్రయదారులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ:"ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి నిషేధిత రసాయనాలు లేదా పారాక్వాట్ కలుపు మందులను విక్రయించినా, నిల్వ ఉంచినా దుకాణదారులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటాం అని అన్నారు. ప్రతి దుకాణదారుడు అధికారుల సూచనలను పాటిస్తూ, సరైన అనుమతులు ఉన్న ఎరువులు, పురుగుల మందులను మాత్రమే విక్రయించాలి" అని సూచించారు.



# మాజీ మంత్రి హరీష్ రావుకి గద్వాలలో ఘన స్వాగతం

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14(నమస్తే ఉదయం)**

జోగులాంబ గద్వాల జిల్లా పర్యటనకు విచ్చేసిన బీఆర్ఎస్ పార్టీ శాసనసభా పక్ష ఉ పనేత, మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుకి జమ్మిచేడు వద్ద ఘన స్వాగతం లభించింది.గద్వాల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్. కేశవ్ , పార్టీ నాయకులు, కార్యకర్తలు హరీష్ రావు కి పూల బొకేలు అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు.



# కాంగ్రెస్‌లో విస్ఫోటనం.. రగిలిపోతున్న స్వపక్ష నాయకులు!

**ఎంపీ మల్లు రవి, మంత్రి జూపల్లి సొంత పార్టీకే వెన్నుపోటు.. బిఆర్ఎస్ అవినీతిపరులకు కొమ్ముకాస్తున్నారని సంచలన ఆరోపణలు!**

**నిరసనగా ఒక్కసారిగా 7 మంది కాంగ్రెస్ కౌన్సిలర్ల రాజీనామా!**

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14(నమస్తే ఉదయం):**

జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. అధికారంలోకి వచ్చినా సొంత పార్టీ నాయకులను తొక్కిపెడుతూ, బిఆర్ఎస్ అవినీతి నాయకులకు కొమ్ముకాస్తున్నారంటూ నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తీరుపై ఐజ కాంగ్రెస్ నాయకులు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. పార్టీ కోసం ప్రాణాలు సైతం పణంగా పెట్టి పోరాడిన కార్యకర్తలను నడిరోడ్డుపై నిలబెట్టి, ప్రతిపక్ష బిఆర్ఎస్ ఎమ్మెల్యే విజేయుడు, ఆయన అనుచరుల అక్రమాలకు భజన చేస్తున్నారని విమర్శిస్తూ ఏకంగా 7 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ మేరకు టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు ఘాటైన లేఖను పంపారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు లభించడం లేదని, బీఆర్ఎస్ నాయకులకు ప్రాధాన్యత ఇస్తున్నారనే అసంతృప్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి.రాజీనామా చేసిన కౌన్సిలర్లు వీరే..మాస్టర్ షేకావలి --- (19వ వార్డు), మద్దిలేటి ( 16వ వార్డు) తెలుగు టీ. రాధమ్మ (10వ వార్డు), యుగంధర్ (5వ వార్డు), ఎస్. సంతోషమ్మ ( 3వ వార్డు), ఫర్హీన్ తబస్సుమ్ ( 20వ వార్డు), సులోచనమ్మ ( 15వ వార్డు) ఏడుగురు కాంగ్రెస్ కౌన్సిలర్లు ఒకేసారి రాజీనామా చేయడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ పరిణామంపై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఎలా స్పందిస్తుందోనని రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగత పదేళ్ల బి ఆర్ ఎస్ దౌర్జన్య పాలనలో ఐజ మున్సిపాలిటీలో ఏకంగా ₹100 నుండి ₹150 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకున్నారని, వారి అక్రమ కట్టడాలపై నిబంధనల ప్రకారం అధికారులు సీజ్ వేస్తే.. ఎంపీ మల్లు రవి, మంత్రి జూపల్లి కృష్ణారావు సొంత పార్టీ వారిని కాదని బి ఆర్ ఎస్ దోపిడీదారులకు అండగా నిలవడం సిగ్గుచేటని మండిపడ్డారు. గత పదేళ్లలో బి ఆర్ ఎస్ నాయకులు 20 కి పైగా అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపినా, వ్యాపారాలు ధ్వంసం చేసినా తట్టుకుని పార్టీని కాపాడుకున్నాం అని, తీరా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కూడా ఎంపీ మల్లు రవి, మంత్రి జూపల్లి తమకు అండగా ఉండకుండా బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే విజేయుడితో చేతులు కలిపి సొంత పార్టీ శ్రేణులకు వెన్నుపోటు పొడిచారని నిలదీశారు. జిల్లా కలెక్టర్, సీడీఎంఏ అధికారులపై ఒత్తిడి తెచ్చి, అధికార దుర్వినియోగానికి పాల్పడి దీ=ా నాయకుల అక్రమ షాపులకు వేసిన సీళ్లను ఇవాళ (14.10.2026) దొంగచాటుగా తీయించడం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకే నిలువెత్తు అవమానమని వారు ఆరోపించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733